క్లుప్తంగా

బాధితులను ఆదుకోవాలి



పాన్‌గల్: మండలంలోని రేమద్దుల గ్రామంలో ప్ర టధాన రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న బాధితులను ఆదుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి నందకిశోర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కమలాకర్ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణలో దాదాపుగా 110 మందికి నష్టపోయారని, వారి ఇళ్లు కేటాయించిన తరువాతనే పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త రోడ్లపై వేయొద్దు



వనపర్తిటౌన్: ఇంట్లోని చెత్తను రోడ్లపై చెల్లాచెదురుగా వేయొద్దని, చెత్తను మున్సిపల్ చెత్తసేకరణ వాహనాల్లో వేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు సోమవారం 100 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆయా వార్డుల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, వార్డు ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



కొత్తకోట: కొత్తకోట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేశారు. పట్టణానికి చెందిన గజ్జల అనురాధశ్యామ్ సుందర్‌గౌడ్ సోదరి చంద్రకళ రూ.51,116 విరాళాన్ని ప్రకటించారు. ఈ విరాళాన్ని అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు ధూపం నాగరాజు, అనిల్‌కుమార్, విశ్వనాథం గంగాధర్, బలిజ లింగేశ్వర్, సత్యంసాగర్, వేముల సుధాకర్‌రెడ్డి, సతీష్‌కుమార్, భీమకిషోర్, లక్ష్మి నారాయణలకు అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్పసేవా సమితి సభ్యులు వారిని సన్మానించారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



ఆత్మకూర్: ఓ వ్యక్తి కనిపించకుండా పోయిన సంఘటనలో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సోమవారం కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరేందర్ తెలిపారు. ఆత్మకూర్‌కు చెందిన పోతునరేష్‌కుమార్ (నాని) 42 పుట్టుకతోనే మానసిక దివ్యాంగుడని, ఈ నెల7వ తేదీ సాయంత్రం ఇంటి నుంచి చెప్పపెట్టకుండా వెళ్లిపోయాడని బంధువుల ఇళ్ల వద్ద ఆరాతీసిన ఆచూకీ లభ్యం కాలేదన్నారు. బావ శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

పాన్‌గల్: మండలంలోని గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ మండల మాజీ సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ గోవింద్‌రావుకు వినతి పత్రం అందజేశారు. జీపీలల్లో అనేక అభివృద్ధి పనులకు డబ్బులు ఖర్చు చేసి నాల్గేండ్లు అవుతున్నా పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, వెంకటయ్యయాదవ్, రాములు, జయకళ, లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బాల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

'కార్గో' సేవలు వినియోగించుకోవాలి



ఆత్మకూర్: ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రహ్మతుల్లా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. సోమవారం కార్గో నిర్వాహకుడు పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో, ఆర్టీసీ బస్టాండ్‌లో వేర్వేరుగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాయిరాఘవ, ఆర్టీసీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భయం భయంగా చదువులు

- శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాల భవనాలు
- ఆందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



సూగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరుకున్న గదులు

వనపర్తి రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు సరైన నిర్వహణ లేక సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివించే స్థోమత లేక గ్రామాల్లో ఉండే పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిర్వహిస్తున్నామని.. పాలకులు చెప్పే ఊకదంపుడు ఉపన్యాసాలకు అధికార యంత్రాంగం వాటిని ఆచరణలో చూపడంలో మాత్రం విఫలమవుతున్నారు. కనీస మౌలిక వసతులు లేకపోవడం, గదులు శిథిలావస్థకు చేరడంతో పాటు ఇరుకుగా ఉంటున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు చదివించాలంటే తల్లిదండ్రులు విముఖత చూపుతున్నారు. ఆయా గ్రామాల్లో కొన్ని తరగతి గదులు పూర్తిగా కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. పాత భవనాలను కూల్చివేసి కొత్తగా నిర్మిస్తే విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చదువులు సాఫీగా సాగుతాయి. ప్రతి ఏడాది విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వెంటనే నూతన భవనాలు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

వనపర్తి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 11, యూపీఎస్‌లు 9, ప్రాథమిక పాఠశాలు 59 ఉన్నాయి. వీటిలో జెడ్పీహెచ్ఎస్ హరిజన్‌వాడలో 3, తెలుగువాడలో 2, ఎంపీఎస్ నాచహల్లి 1, పున్యాతండా 1, దత్తాయిపల్లి 3, చిమనగుంటపల్లి 3, చిట్యాలతూర్పుతండాలో 1 తరగతి గదులు శిథిలావస్థలో ఉన్నాయి. పెబ్బేరు మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 12, యూపీఎస్‌లు 4, ప్రాథమిక పాఠశాలు 31 వాటిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు సూగూరు 5, అయ్యవారిపల్లి 3, కంచిరావుపల్లి 7, పెబ్బేరు 3, రంగాపూర్ 2 గదులు వర్షాలకు కారుతూ శిథిలావస్థకు చేరుకున్నాయి. శ్రీరంగాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో 4, యూపీఎస్ 3, ప్రాథమిక పాఠశాలలు 10, వాటిలో తాటిపాముల యూపీఎస్‌లో 4 గదులు, శ్రీరంగాపురం జిల్లా పరిషత్ పాఠశాలల్లో 6 గదులు వర్షాలకు కారుతూ పాతగా మారి 2 పాక్షికంగా కనిపిస్తోంది.



తాటిపాముల యూపీఎస్ పాఠశాల..



చిమనగుంటపల్లి పాఠశాలలో కారుతున్న నీరు



దత్తాయిపల్లిలో వరండాలో పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయురాలు

భయంతో పాఠం వింటున్నాం

మా పాఠశాలల్లో అన్ని ఇబ్బందులే ఉన్నాయి. 5 తరగతి గదు లు శిథిలావస్థలో ఉన్నాయి. స రిపడా గదుల్లేక ఇబ్బందులు ప డుతున్నాం. వానలకు కారు తూ గోడలు తుంపుగా మారి ఎప్పుడు ఏమవుతుందో భయంతో పాఠాలు వింటున్నం.

– తేజశ్విని, 10వ తరగతి, జెడ్పీ ఉన్నత పాఠశాల, సూగూరు

గదులు నిర్మించాలి

గ్రామంలోని ఆరుతరగతి గదులు ఉన్నాయి. నాలుగు వర్షాలకు కారుతోంది. వాటి ని తొలగించి గదులను ని ర్మించాలి. ఏడాదికిందట రూ.18లక్షలతో గదుల నిర్మాణానికి శిలాఫలకం వేశారు. ఇంతవరకు పనులు చేపట్టలేదు.

– సత్యంయాదవ్, మాజీ సర్పంచ్, తాటిపాముల

త్వరగా పనులు చేపట్టాలి

గ్రామంలోని పాఠశాలల్లో ఉన్న మూడు గదులు వర్షాలకు కారుతూ శిథిలాస్థకు చేరాయి. ఉపాధ్యాయులు వరండాలో, చె ట్లకింద పాఠాలు చెబుతున్నారు. పాతగదులను తొలగించి కొత్తగా గదులను మంజూరు చేయాలని అధికారులను కోరారు.

– వెంకటయ్య, దత్తాయిపల్లి

ఉన్నతంగా ఎదగడమే నిజమైన గురుదక్షిణ



వనపర్తిలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న శంకర్‌గౌడ్

వనపర్తిటౌన్: తన విద్యార్థి ఉన్నతంగా ఎదగడమే గురువుకు ఇచ్చే నిజమైన గురుదక్షిణ అని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని శ్రీనివాసపురం ప్రాథమిక పాఠశాలలో వాల్మీకి స్టీరింగ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఉమ్మల రాములు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం నోట్‌పుస్తకాలలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్‌ఉపాధ్యాయుడు నారాయణ పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని మండల వ్యవసాయ అధికారి జయశంకర్, ఎస్సై వెంకటేష్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఉపాధ్యాయులకు సన్మానించారు.

పాన్‌గల్: మండలకేంద్రం బాలురఉన్నత పాఠశాల మల్లేష్‌కుమార్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడంపై సోమవారం హెచ్‌ఎం నాగలీల ఆధ్వర్యంలో సన్మానించారు. పాఠశాలకు గుర్తింపురావడం అభినందనీయమని హెచ్‌ఎం పేర్కొన్నారు.

కొత్తకోట రూరల్: మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 15 మంది ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మంజులత ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎస్.వరప్రసాదరావు, శాంతన్న, హెచ్‌ఎం వెంకటేష్, అనిల్ కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, నిరంజన్‌గౌడ్, శశివర్ధన్, లక్ష్మణ్, దర్గయ్య పాల్గొన్నారు.

కొత్తకోట: ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎంపీడీవో సమావేశపు హాల్లో ఎంఈవో జె.కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సుదర్శన్ హాజరయ్యారు. అనంతరం 9మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఆదేవిధంగా దేవన్న జిల్లాలో ఆరుమంది ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, అమరేందర్‌రెడ్డి, రాఘవేందర్‌చారి, అరవిందరెడ్డి, సత్యనారాయణ, బాలరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా, ప దోన్నతి పొందిన ఉపాధ్యాయులకు మండల వి ద్యాశాఖ అధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఘనంగా స న్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, సీఆర్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



కొత్తకోట రూరల్: పట్టణంలో రామాలయం, అంబభవానీ ఆలయం, భక్త మర్కెండేయ స్వామి ఆలయంతో పాటు అమడబాకుల వెంకటేశ్వరస్వామి ఆలయం, కానాయపల్లి కోటిలింగేశ్వరస్వామి ఆలయం, పామాపురం రామలింగేశ్వరస్వామి ఆలయాలు సోమవారం ఉదయం నుంచి భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

'కృష్ణానదిలో అలవి వలలు అరికట్టాలి'

కొల్లాపూర్: కొల్లాపూర్ మండలంలోని కృష్ణానది తీరం వెంట అలవి వలలతో చేపల వేటను అరికట్టాలని కోరుతూ మత్స్యశాఖ ఏడీ.రజినికి అలివి వలల వ్యతిరేక సంఘం నాయకులు భరత్‌యాదవ్ వినతిపత్రం అందజేశారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలో రజినిని కలిశారు. సోమశిల, మంచాలకట్ట, మల్లేశ్వరం, అమరగిరి ప్రాంతాల్లో అలివి వలలతో చేపల వేట సాగుతోందని ఆమెకు వివరించారు. అలివి కారణంగా నదిలో చేపలు తగ్గిపోతున్నాయని, దీనివల్ల మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లేష్, రాము తదితరులు ఉన్నారు.

నిన్న అలా... నేడు ఇలా..

అమరచింత: పట్టణంలోని జగన్‌వాడలో ఒరిగిన విద్యుత్ స్తంభం అనే శీర్షికన 'సాక్షి' దినపత్రికలో సో మవారం ప్రచురించారు. దీంతో ట్రాన్స్‌కో అధికారు లు సోమవారం స్తంభాన్ని పరిశీలించి మంగళవారం ఏర్పాటు చేస్తామని ఏఈ సుమన్ తెలిపారు. కాగా స్తంభం కింద పడకుండా ఉండేందుకు తాత్కా లికంగా ఇలా వైర్‌ను చు ట్టి కిటికీ ఊచలను బిగించారు. దీంతో నిన్న అలా.. నేడు ఇలా అని కాలనీ ప్రజలు చర్చించుకుంటున్నారు.

సాక్షి ఎఫెక్ట్..



స్తంభానికి కిటికీ బిగించిన విద్యుత్ సిబ్బంది

గుంతల రోడ్డుతో అవస్థలు



శాగాపూర్ రోడ్డుపై గుంతలు ఇలా..



శాగాపూర్‌లో బురదయమంగా రోడ్డు

పాన్‌గల్: మండలకేంద్రం నుంచి శాగాపూర్ గ్రామానికి ఉన్న పీఆర్ రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. మండల కేంద్రం నుంచి 6కి.మీ. దూరంలో ఉన్న రోడ్డు మొత్తం పెద్ద, పెద్ద గుంతలుగా మారింది. దీంతో పాటు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆయా గుంతలలో వర్షపునీరు చేరి గుంతలు మరి పెద్దగా మారి బురదమయంగా మారడం, గుంతలు ఉన్న విషయం దగ్గరికి వచ్చే వరకు తెలియక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన స్పందన లేదని వారు వాపోతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు తొలగించాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



హైమాస్ట్ లైట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి రూరల్: స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. పెబ్బేరు మండలంలో పలు గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పర్యటించి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కంచిరావుపల్లితండా, పెంచికలపాడు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం, పెబ్బేరు పట్టణంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఇందిరమ్మ మాడల్ ఇంటిని, పాత సూగూరు, కొత్త సూగూరులో హైమాస్ట్ లైట్, కాంగ్రెస్ జెండా దిమ్మెను ప్రారంభించారు. పెబ్బేరు జీవీబీ పాఠశాలల్లో రూ.45 లక్షలతో తరగతి గదులు, డైనింగ్‌హాల్, పట్టణంలో ప్లాస్టిక్ వేస్టేజి వేరియేషన్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి సూచన మేరకు సూగూరు జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఐదు తరగతి గదులు శిథిలావస్థలో ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో నేటికీ రూ.1759 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌చైర్మన్ గొని ప్రమోదిని, వైస్ చైర్మన్ ఎద్దుల విజవర్ధన్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గొని కోదండ రామిరెడ్డి, అవుల కురుమూర్తి, అక్కి శ్రీనివాస్‌గౌడ్, సురేందర్‌గౌడ్, దయాకర్‌రెడ్డి, శ్రీహరి, బీరం రాజశేఖర్‌రెడ్డి, వెంకటరమణ, వెంకటేష్‌సాగర్, సూగూరు బిచ్చన్న యాదవ్ పాల్గొన్నారు.

'బహుజన బతుకమ్మ' కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బీసీ నాయకులు

కొత్తకోట: బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ గానికాడి రాములు యాదవ్ సమక్షంలో సోమవారం కొత్తకోట చౌరస్తాలో బహుజన బతుకమ్మ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ఆధనోద్యమ పతాకగా అందివచ్చిన బహుజన బతుకమ్మ 2010లో ప్రారంభమై 15 ఏళ్లుగా నిరాటంగా కొనసాగుతూ పలు ప్రజా సమస్యలు లేవనెత్తుందని ఆయన అన్నారు. ఈ నెల 23వ తేదీన కొత్తకోటలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విమలక్క హాజరు అవుతారన్నారు. కార్యక్రమంలో మాజీ బీజేపీ కౌన్సిలర్ భరత్‌భూషన్, మాజీ కోఆప్షన్ సభ్యులు జేఎమ్ మిషేక్, పెంటన్న యాదవ్, పెద్ది బాలయ్య, గంగాధర్, సురేష్, రంగస్వామి, రామకృష్ణ, శేఖర్, రాజమౌళి, విజయ్, సంద రామచంద్రయ్య, కురుమన్న పాల్గొన్నారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలి



గోపాల్‌పేటలో బ్రోచర్లు విడుదల చేస్తున్న అధికారులు

గోపాల్‌పేట: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలని జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ప్రభాకర్ అధ్యక్షతన నిరక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లా ఓపెన్‌స్కూల్ అధికారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ పూర్తిచేసిన వారికి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో గోపాల్‌పేట, ఏదుల మండలాల ఉపాధ్యాయులు, రిసోర్స్‌పర్సన్స్ పాల్గొన్నారు.

వీపనగండ్ల: సంపూర్ణ అక్షరాస్యత సాధించిన రాష్ట్రాలే అభివృద్ధి పథంలో ఉంటాయని జీహెచ్ఎం భానుప్రకాష్ అన్నారు. జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్‌రెడ్డి, శ్రీనివాసులు, మహేష్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

పాన్‌గల్: మండలంలోని దావాజిపల్లి గ్రామంలో ఉల్లాస్‌లో భాగంగా నిరక్షరాస్యులైన మ హిళాసంఘం సభ్యులకు సోమవారం 'అక్షరవికాసం' పుస్తకాలను జిల్లాకమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ ప్రతాప్‌రెడ్డి, ఓపెన్‌స్కూల్ కోఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఏపీఎం వెంకటేష్‌యాదవ్, సీసీసువర్ణ, కార్యదర్శి శ్రీకాంత్, వీఓఏ భాగ్య పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండలకేంద్రంలో సోమవారం అక్షరాస్యత దినోత్సవాన్ని నిర్వహించారు. క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో బదిలైన, నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానించారు. మండల అధ్యక్షుడు విశ్వనాథం క్లబ్ కోశాధికారి రాఘవేందర్, హెచ్‌ఎంలు కాళిదాసు, చెన్నప్ప, మునావర్ సుల్తానా, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



వీపనగండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



పాన్‌గల్: దావాజిపల్లిలో అక్షర వికాసం పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పింఛన్ పెంచాలని దివ్యాంగుల ధర్నా



కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

వనపర్తి రూరల్: దివ్యాంగులకు పింఛన్లు పెంచాలని ఎంఆర్‌పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకులు పింఛన్‌దారులతో కలిసి సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట దగ్గర ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లాఇంచార్జి జంగయ్య, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులకు రూ 6వేలు, చేయూత వారికి రూ.4వేలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గంధం గట్టయ్య, కొమ్ము చెన్నకేశవులు, ప్రభాకర్‌శెట్టి, శ్రీనివాసులు, గోపినాథ్, గట్టుస్వామి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి



అమరచింతలో మాట్లాడుతున్న ఎంపీఓ నరసింహులు

అమరచింత: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అన్ని రాజకీయ పార్టీల నాయకులు అధికారులకు సహకరించాలని ఎంపీఓ నరసింహులు కోరారు. ఎంపీడీఓ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ సెగ్మెంట్ పరిధిలోని ఓటర్ల జాబితాను వివిధ రాజకీయ నాయకులకు అందించారు. మండలంలో 13,896 ఓటర్లు ఉ న్నా రన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం, బీజేపీ మండల కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓటర్ల జాబితాపై సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీవో సుదర్శన్ అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో మొత్తం 34,584 మంది ఓటర్లు నమోదు కాగా, పురుషులు 17,136, మహిళలు 17,448 ఉన్నారని, అలాగే మొత్తం 59 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వామన్‌గౌడ్, చెన్నకేశవరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి నిక్సన్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కోటేశ్వర్‌రెడ్డి, బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జి వినోద్‌కుమార్, నెహ్రూ ఉన్నారు.

వీపనగండ్ల: మండలంలో 14 గ్రామ పంచాయతీల్లో 39 పోలింగ్ బూత్‌లను గుర్తించినట్లు ఎంపీడీఓ శ్రీనివాసారావు అన్నారు. సోమవారం స్థానిక రాజకీయ పార్టీల నేతలతో ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. 8 ఎంపీటీసీలు, ఒక జెడ్పీటీసీ స్థానానికి 23,681 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వారిలో 11,907 మంది పురుషులు, 11,773 స్త్రీలు ఉన్నారన్నారు. 32 సమస్యాత్మక పోలింగ్‌బూత్‌లను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీరయ్యయాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, వంగూరు నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: స్థానిక ఎన్నికల తుది ఓటరు జాబితాను ఈనెల 10వ తేదీన ప్రకటిస్తామని ఎంపీడీఓ గోవింద్‌రావు పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో తుదిఓటరు ముసాదాపై సమావేశం నిర్వహించారు. మండలంలోని 28 పంచాయితీల పరిధిలో 14 ఎంపీటీసీ స్థానాలు, ఒక జెడ్పీటీసీలకు 73 పోలింగ్ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వాటి పరిధిలో మొత్తం ఓట్లు 42,031 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వాటిలో 21,297 పురుషులు, 20,733 స్త్రీ ఓటర్లు, 1 ఇతరులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ ఓరమ్మ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: పోలింగ్‌స్టేషన్ల ప్రకారం ఓటర్ల జాబితాలను సిద్ధం చేశామని ఎంపీడీఓ సునీత అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ అధ్యక్షుడు రాళ్ళకృష్ణయ్య, బీజేపీ అధ్యక్షుడు బుచ్చిబాబుగౌడ్ తదితరులు హాజరైనారు.